అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 03 డిసెంబర్ 2022 పేజీలు : 04

# ముఖ్యమంత్రి పర్యటనలో ధర్మవరం ఎమ్మెల్యే





ముఖ్యమంత్రితో కలిసి బోటింగ్‌లో పాల్గొన్న ధర్మవరం ఎమ్మెల్యే , వైఎస్ఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిమర్రి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
కడప జిల్లా సహరిద్దు..అనంతపురం జిల్లా సరిహద్దు నడిమ ఉన్న సిబిఆర్ (చిత్రావతి బ్యాలెన్సింగ్ రిర్వాయర్ ) వద్ద శుక్రవారం జరిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పర్యటక అభివృద్ధి సంస్థ నిర్వహించిన బోటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజార్వయర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోట్‌లో ముఖ్యమంత్రి, ఎంపి అవినాష్‌రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, కడప జిల్లాకలెక్టర్ తదితరులు రిజ్వార్‌లో విహానంనిర్వహించారు. 5 కోట్లతో నిర్మించిన పర్యటక అభివృద్ధి సంస్థ ఆధ్వర యంలో నిర్వహించిన అధునాథన పర్యటక కేంద్ర భవనాన్ని సీఎం ప్రారంభించగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే 3 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ధర్మవరం నుంచి తాడిమర్రి మీదుగా ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సిబిఆర్ వద్దకు వెళ్లారు.

# పిచ్చి వాడి చేతిలో రాయిలా తయారైంది వైసీపీ పాలన

- ఇదేం ఖర్మ కార్యక్రమం చూసి వైసీపీ నేతల ఒంట్లో వణుకు పుట్టింది
- అందుకే సంక్షేమ పథకాలు తీసేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారు
- సంపద సృష్టించి ఇప్పుడిస్తున్న దాని కంటే అదనంగా సంక్షేమ పథకాలు ఉంటాయి
- ఏ గడపలో చూసినా ప్రభుత్వ వ్యతిరేకత కనిపిస్తోంది
- ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత



పర్యటిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమం మొదలు పెట్టగానే వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టుకుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సునీత ప్రారంభించారు. రామగిరి మండలం కుంటిమద్ది పంచాయితీలోని శ్రీహరిపురం కాలనీలో టటిడిపి శ్రేణులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఈ ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. గతంలో పాలన ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందన్న దానిపై ఆరాతీశారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదల, విద్యుత్, బస్సు చార్జీల పెంపు, నిరుద్యోగ సమస్య, తాగు, సాగునీటి సమస్యలు, రైతులకందించే సహాయ సహకారాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా భద్రతావంటి అంశాలను ఆరాతీశారు. ఎక్కువ శాతం మంది గత పాలనే బాగుందన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఈ సందర్భంగా పరిటాల సునీత తెలిపారు.

**పిచ్చోడి చేతిలో రాయిలా వైసీపీ పాలన ఉంది..**

సీఎం జగన్‌కి అధికారం వచ్చిన రోజు నుంచి పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్లు ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. శ్రీహరిపురం, తలుపూరు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఎక్కడ చూసినా ప్రజల ఇబ్బందులే కనిపిస్తున్నాయన్నారు. తాము ఈ కార్యక్రమం చేపట్టిన తరువాత వైసీపీ నతేలు కొత్త ప్రచారం మొదలు పెట్టారన్నారు. సంక్షేమ పథకాలు తొలగిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, సంపద సృష్టించి అప్పులు చేయకుండా ఇప్పుడిస్తున్న దానికంటే అదనంగా పథకాలు ఉంటాయన్నారు. హంద్రీనీవాతోపాటు భారీ వర్షాలు కారణంగా చెరువులు కింద పొలాల్లో ఊట వస్తోందని, దీనిని గమనించే పరిస్థితుల్లో కూడా అధికారులు లేరన్నారు. శ్రీహరిపురం గ్రామంలో పరిటాల రవి హయాంలో ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు అవి దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న విషయం గమనించినట్టు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీహరిపురం గ్రామంలో ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని ప్రకటించారు. గతంలో వైసీపీ నాయకుల ఇబ్బందుల వల్ల పార్టీ మారారని, ఇప్పుడు అలాంటి వారు కూడా బాధపడుతున్నారని, వారు తిరిగి పార్టీలోకి ఎప్పుడైనా రావొచ్చని స్వాగతం పలికారు. ఎన్నికలకు ఇక ఎంతో దూరం లేదని, ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

# ప్రజా సంక్షేమం పట్ల జనం సంతోషం

- చంద్రబాబు తీరుతో ఇదేం ఖర్మ అంటున్న రాష్ట్ర ప్రజలు
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగాఉన్నారని లేనిదల్లా రాష్ట్రంలో నివాసం లేని చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు తీరుపట్ల రాష్ట్రప్రజలు ఇదేం ఖర్మ అని తలుచుకుంటున్నారని విమర్శించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహుజంచారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పతకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగితెలుసుకునాను. ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధకారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఐదేళ్ల టీడీపీ పాలనలో నగరాభివృద్దిని నాటి పాలకులు పూర్తిగా విస్మరించారన్నారు. నగరాభివృద్దిని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా పనిచేశారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంలో మూడేళ్ల కాలంలోనే వందల కోట్ల నిధులను వెచ్చించడం జరుగుతోందన్నారు. కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా గుత్తి రోడ్డు నాలుగు వరుసల రహదారిని పూర్తి చేయడం జరిగిందని, నగరంలోని ప్రధాన రహదారులను కూడా అభివృద్ది చేపట్టామన్నారు. మరోవైపు బళ్లారి బైపాస్ నుంచి పంగల్‌రోడ్డుమీదుగా శరవేగంగా నాలుగు వరుసల రోడ్లు చేపడుతుంటే అభివృద్ధి చూసి ఓర్వలేనిప్రతిపక్ష పార్టీలు వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నగరంలో అభివృద్ధి పనులు పూర్తి అయితే ఇక తమకు భవిష్యత్తు లేదని అడుగడుగునా అడ్డుకునే ప్రతయ్నంచేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన అభవృద్ధి ఆగదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా 14ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి ఏనాడూ ఆలోచన చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం విభజన హామీల అమలును చంద్రబాబునాయుడు పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. ప్రయా మద్దతుతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వసీం, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, నివాసులు సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఖాజా, సత్యన్న, మల్లెల వేణుగోపాల్, డి.మధన్‌మోహన్‌రెడ్డి, ఎంపిటిసి నాగేంద్ర, కార్యదర్శి అశోక్‌బాబు, కార్పోరేటర్లు సైపుల్లా బేగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను సంక్రాంతిలోగా పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్

- నిర్మాణాలు ప్రారంభించని ప్లాట్లలో కనీసం బేస్‌మెంట్లు వేయించాలి
- లబ్దిదారులకు రుణసదుపాయం,ఆర్థిక సహాయాలు అందించాలి
- అలసత్వం వహించిన అధికారులపై చర్యలు






నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమాదన్ని సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు

**కళ్యాణదుర్గం-ప్రభాతవార్త**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో నెలకొన్న సమస్యల ను సత్వరమే పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేసేందుకు అధికారుందరూ సమిష్టిగా, సమన్వయంగా పనిచేయాలని, అలస త్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుం టామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి హెచ్చరించారు. శు క్రవారం స్థానిక అర్‌డిటి ఎకాలజీ సెంటర్‌లో కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలలోని 11 మండలాల పరిధిలో జగనన్న ఇళ్ల నిర్మాణా లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీక్షా సమావేశంలో సందర్భోచితంగా సమాధానాలు చెప్పడం కాదని, క్షేత్రస్థాయిలో లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పనితీరుపై రికార్డుల్లో అన్న స్పష్టంగా ఉన్నాయని, అధికారులు ప్రతి రోజూ సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించాలని, లబ్దిదారులను కలుసుకుని ఎందుకు ఇలు్ల నిర్మించుకోవడంలో జాప్యం జరుగుతోందని విచారించాలన్నారు. సమస్యలుంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు హౌసింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ మూడో అప్షన్‌లో ఉన్న లబ్దిదారుల ఇళ్ల నిర్మాణాలకు బేల్దార్లు లేక అలస్యం అవుతున్నాయని, ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని లబ్దిదారులు కూడా పట్టించుకోవడం లేదని వివరించారు. కొంత మందికి అర్థిక సమస్యలు ఉన్నాయని ముందుకు రావడం లేదన్నారు. కొన్ని మండలాల్లో సాంకేతిక సమస్యలు కారణంగా కూడా అలస్యం అవుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న బేల్దార్లను రప్పించి చర్యలు తీసుకోవాలని కనీసం బేస్‌మెట్లు అయినా నిర్మించుకునేలా బాధ్యత వహించాలని, బేస్‌మెంటు వేసుకుంటే మరో సంవత్సరకాలంలో నిర్మించుకునే అవకాశం ఉంటుందన్నారు, అలాకాకుంటే మంజూరు అయిన ఇళ్లు రద్దు అయితే పేదవారు నష్టపోతారన్నారు. అలాగే నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు మంజూరు అయిన నిదులతో నిర్మాణ కార్యక్రమాలు కూడా వేగవంతం చేయాలని, సంబందిత శాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీలతో సమన్వయం చేసుకుని నాడు-నేడు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్‌డిఓ నిశాంత్‌రెడ్డి, పిడి కేశవనాయుడు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమలో 9 జాతీయ రహదారులు రానున్నాయి

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి





ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతికి స్వాగతంపలుకుతున్న గ్రామస్తులు , ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్య జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
రాయలసీమకు 9 జాతీయ రహదారులు రానున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 9,900 కోట్ల వ్యయంతో 411 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారులను వేయనున్నారని అన్నారు. రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేసేలా ముఖ్యమంత్రి జగనన్న ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం రహదారుల ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందన్నారు. ఈ నేపథ్యంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఆమోదం తెలిపిందని వివరించారు. ఇవే కాకుండా రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి మ ఉందడుగు పడిందని తెలిపారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా దుష్ట చతుష్టయం వాటిని పట్టించుకోకుండా తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ విమర్శిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పెరవలి గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన పద్మావతి ఇంటికి వెళ్లి జగనన్న రాసిన లేఖను వారికి సూచించారు. మొత్తం ఆ కుటుంబానికి 4,97,242 రూపాయ లు లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఏఓ చిన్నమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నివాసులు, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఏపిఓ శ్రీనివాసులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భ్రష్ట పాలన- ప్రజల వేదన

## - నిప్పులు చెరిగిన కాలవ



సీయం జగన్ వైఫల్యాలను తెలియజేస్తున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీరని అన్యాయానికి గురయ్యారని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలతో కలిసి నిర్వహించారు. అక్కడే రచ్చబండ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కనీస సౌకర్యాలు కల్పించచలేని పాలకులు ప్రజలను గాలికొదిలేసి సొంత సంపాదనలో మునిగి తేలుతున్నారన్నారు. ఫలితంగా పాలన భ్రష్టు పట్టిందన్నారు. తాగు నీరు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌళిక సదుపాయాల కోసం ప్రభుత్వ చొరవ శూన్యమన్నారు. అనంతపురం లాంటి అత్యంత వెనుకబడిన జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనుల ఎక్కడివక్కడే నిలిచి పోయాయన్నారు. తుంగభద్ర రిజర్వాయరులో కావాల్సి వన్ని నీళ్లున్నా, మన వాటా మిగిలే ఉన్నా హెచ్ఎల్‌సీ ఆయకట్టు రెండో పంటకు నీరివ్వాలన్న ఆలోచన కూడా ఎమ్మెల్యేలు, అధికారులు చేయకపోవడం బాధ్యాతారహిత్యామ నా న్నరు. బలహీన వర్గాలకు అందించే సంక్షేమ పథకాల్లో భారీగా కోతలు విధిస్తుండడం వల్ల చాలా మంది అర్హులు ప్రభుత్వ సాయానికి దూరమవుతున్నారని కాలవ ఆవేదన వ్యక్తం చేశారున మూడున్నరేళ్లలో జిల్లాలో ఎంత మందికి పెన్షన్లు, కార్డులు ( మిగతా 3లో...)

# సీయం జగన్ పాలనలోనే పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు

- వైసీపీలోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం
- బీసీల ద్రోహి చంద్రబాబు
- ఘనంగా మార్కెట్ యార్డు చైర్మన్ పాలక వర్గ ప్రమాణ స్వీకారం
- రాబోవు ఎన్నిల్లో సీయం జగనన్నే గెలిపించాలి
- ప్రభుత్వ విప్ కాపు. ఎంపి తలారి



ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

**రాయదుర్గంటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
సింహం లాంటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పక్కన ప్రజల నిలబడాలని జిత్తుల మారి నక్క చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజానీకం నమ్మవద్దని రాబోవు ఎన్నికల్లో సీయం జగన్‌నే గెలిపించాలని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభ్వు విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు పైలా నరసింహాయ్య , జెడ్పిపి చైర్ పర్సన్ గిరిజమ్మ లు కోరారు. రాయదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విప్ కాపు, ఎంపి రంగయ్య వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య జెడ్పి చైర్ పర్సన్ బోయగిరిజమ్మ ప్రసంగించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కం రచించిన రాజ్యాంగాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పూర్తి స్థాయిలో అమలవు తోందన్నా రు. అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం జరుగుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు తలుచుకుంటే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కూలబడతాయన్నారు. వీరికి దాదాపు 70శాతం జగనన్న సర్కార్ లో న్యాయం జరుగుతోందన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీల కు ఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో ఉన్నత పదవులు దక్కలేదు. చంద్రబాబునా యుడు బిసిల ద్రోహి, బీసీలపై కపట ప్రేమ చూపించడం తప్పా ఏనాడు కూడా బీసీలకు న్యాయం చేయలే దు. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయో గించుకున్నాడన్నారు. రాయదుర్గం ఎమె మ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాయదుర్గం మార్కెట్ యార్డులో రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ వి. భోజరాజునాయక్, వైస్ చైర మ్‌న్ మేకల శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ వడిత్య భోజరాజు నాయక్ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి నేతృత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు రాజకీయంగా ఉన్నత పదవులు పొందుతున్నారన్నారు. ఇందులో భాగంగానే రాయదుర్గం నియోజకవర్గంలో ఒక కు గ్రామంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాకు కూడా రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ పదవి దక్కడం ( మిగతా 3లో...)

